A1TV NEWS

నేటి APTEL 2023/16425

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక


సంచిక :01 సంపుటి : 168 శుక్రవారం 19 జనవరి 2024 పేజీలు 4. వేల :4 /

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక





## సునీత అక్కడినుండే పోటీ..

# షర్మిల బిగ్ స్కెచ్..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 18:

ఏపీలో వైఎస్ వివేకానందరెడ్డి పేరు చెప్తే గుర్తుకొచ్చే పార్టీ కాంగ్రెస్. సోదరుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా పనిచేసిన చరిత్ర కలిగిన వైఎస్ వివేకానందరెడ్డి హత్య తర్వాత ఆయన కుటుంబ సభ్యులెవరూ ఆ పార్టీలో కానీ, మరే పార్టీలో కూడా చేరలేదు.కానీ వివేకా హత్య దర్యాప్తు సందర్భంగా బయటపడ్డ విషయాల నేపథ్యంలో వైఎస్ కుటుంబమే తన తండ్రికి అన్యాయం చేసిందని భావిస్తున్న వైఎస్ షర్మిల ఆ మేరకు కీలక అడుగు వేసేందుకు సిద్ధమయ్యారు.నిన్న మొన్నటి వరకూ రాష్ట్రంలో వైసీపీకి ప్రత్యర్ధిగా ఉన్న టీడీపీలో చేరి ఎన్నికల్లో పోటీ చేసేందుకు చర్చలు జరిపిన సునీతారెడ్డి ఇప్పుడు మారిన పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా తన తండ్రి వివేకా హత్య దర్యాప్తు విషయంలో తనకు అండగా నిలిచిన సోదరి వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం, పీసీసీ ఛీఫ్ గా నియామకం కావడంతో సంతోషంగా ఉన్న సునీతారెడ్డి.. తాను కూడా అదే పార్టీలో చేరిక దిశగా అడుగులేస్తున్నట్లు సమాచారం.ఈ నెల 21న పీసీసీ ఛీఫ్ గా వైఎస్ షర్మిల బాధ్యతలు చేపట్టబోతున్నారు. అంతకు ముందు ఇడుపులపాయ వెళ్లి తన తండ్రి వైఎస్సార్ ఆశీస్సులు తీసుకుంటారు. అదే సమయంలో సునీతారెడ్డి కూడా ఆమెతో జత కలవనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తండ్రి వివేకా కేసు దర్యాప్తుకు సహకరిస్తూ బిజీగా ఉంటున్న సునీత.. ఇప్పుడు కాంగ్రెస్ లో చేరి తన పోరు కొనసాగించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు అనుగుణంలో త్వరలో ప్రకటన చేయవచ్చని సమాచారం.

సునీతారెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎంట్రీ ఇస్తే ఆమెకు పులివెందుల అసెంబ్లీ సీటు లేదా కడప ఎంపీ సీటు కేటాయించేందుకు ఆ పార్టీ సిద్ధంగానే ఉంటుంది. అలాగే విపక్ష టీడీపీ-జనసేన కూడా ఆమెకు మద్దతిచ్చే అవకాశం కూడా ఉంది. అటు కడప ఎంపీ సీటులో షర్మిల పోటీ చేసే ఛాన్స్ ఉంది. అదే జరిగితే షర్మిల - సునీత జోడీ వైఎస్సార్ జిల్లాలో ఎన్నిలపై కచ్చితంగా ప్రభావం చూపే అవకాశాలున్నాయి. దీనిపై త్వరలో క్లారిటీ రానుంది.

## అయోధ్య శ్రీరాముడి ప్రాణప్రతిష్ట ఆపండి..

# హైకోర్టులో పిటిషన్.!!



ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ జనవరి 18:

అయోధ్యాలోని రామ మందిరంలో జనవరి 22న శ్రీరామ్ లల్లా ప్రాణ్ ప్రతిష్ట వేడుకను నిలిపివేయాలని అలహాబాద్ హైకోర్టులో పిల్ దాఖలైంది. ఈ పిటిషన్ ను ఉత్తర ప్రదేశ్ లోని ఘజియాబాద్ కు చెందిన భోలా దాస్ దాఖలు చేశారు.రామమందిరంలో శ్రీరామ్ లల్లా ప్రాణ్ ప్రతిష్టా కార్యక్రమంపై మతగురువు శంకరాచార్య అభ్యంతరాలను ఊటంకిస్తూ వేడుకను నిలిపివేయాలని పిటిషన్ లో డిమాండ్ చేశారు.

జనవరి 2024లో మతపరమైన కార్యక్రమం నిర్వహించబోతున్నారు.. పుష్య మాసంలో ఎలాంటి మత పరమైన కార్యక్రమాలు నిర్వహించబడవు. ఆలయం ఇప్పటికీ అసంపూర్తిగా ఉంది. అసంపూర్తిగా ఉన్న ఆలయంలో ఏ దేవతా ప్రతిష్ట చేయకూడదని పిటిషన్ లో పేర్కొన్నారు. ప్రాణ్ ప్రతిష్ట సనాతన సంప్రదాయానికి విరుద్ధం అని.. అంతే కాదు బీజేపీ పార్టీ రాబోయే లోక్ సభ ఎన్నికలలో లబ్ధి పొందేందుకే ఈ వేడుకలను నిర్వహిస్తోందని ఈ పిటిషన్ లో పేర్కొన్నారు.

జనవరి 22న రామ మందిరంలో రామ్ లల్లా విగ్రహ ప్రతిష్టా కార్యక్రమానికి ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు ఆహ్వానాన్ని తిరస్కరించిన విషయం తెలిసిందే. రామ్ లల్లా ప్రాణ్ ప్రతిష్టపై శంకరాచార్యులు కూడా హాజరు కాకూడదని నిర్ణయించుకున్నారని.. తాము హాజరు కాకపోవడానికి ముఖ్య కారణం ఇదేనని చెప్పారు. రామ్ లల్లా ప్రాణ్ ప్రతిష్టను రాజకీయం చేశారు.. సనాతన ధర్మానికి మార్గదర్శి అయిన శంకరాచార్యులు ఈ కార్యక్రమానికి హాజరు కావడంలేదు.. మిగతా శంకరాచార్యులు కూడా హాజరకావడం లేదని చెప్పడం చర్చణీయాంశం అయిందని కాంగ్రెస్ నేత అశోక్ గెహ్లోట్ అన్నారు.

ఇదిలా ఉంటే .. రామమందిరం ప్రారంభోత్సవానికి నలుగురు శంకరాచార్యులు హాజరు కాకపోవడంపై జరుగుతున్న ఆందోళనలపై పూరీ శంకరాచార్యులు నిశ్చలానంద స్వామి మహరాజ్ ఇలా స్పందించారు. తాము ఏ రాజకీయ పార్టీకి మద్దతునివ్వడం.. లేదా వ్యతిరేకించడం లేదని.. ఈ విషయంలో దురాశ, భావోద్వేగాలకు తావు లేకుండా వారి నిష్పాక్షిక వైఖరిపైనే నిర్ణయాలు ఉంటాయని స్వామి నిశ్చలానంద సరస్వతి మహరాజ్ స్పష్టం చేశారు.

## ఈ ప్రభుత్వంలో పేదవాడు కూడా పండుగ చేసుకోలేని పరిస్థితి దాపురించింది

-చంద్రబాబు.



ఆంధ్ర ప్రగతి గుడివాడ జనవరి 18:

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు గురువారం గుడివాడ నియోజకవర్గంలో భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వంపై సీఎం జగన్ పై స్థానిక వైసీపీ నాయకులపై విమర్శల వర్షం కురిపించారు.ఎన్నికల సమయంలో ఓ మోసగాడు ముద్దులు పెట్టుకుంటూ వచ్చాడు. ప్రజల జీవితాల్లో మార్పు ఏమైనా వచ్చిందా..? నిత్యావసరాల ధరలు పెరిగిపోయాయి. కరెంటు చార్జీలు, పెట్రోల్..

5లో

## నేడు అంబేద్కర్

# విగ్రహా విష్కరణ..

### అందరికి ఇదే మా ఆహ్వానం- మంత్రి మేరుగు నాగార్జున.

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 18:

నేడు విజయవాడలో జరిగే అంబేద్కర్ విగ్రహా విష్కరణకు అందరూ హాజరు కావాలి అని మంత్రి మేరుగు నాగార్జున పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగు నాగార్జున వైయాస్ఆర్సీపీ సెంట్రల్ కార్యలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం జగన్ ఆవిష్కరణ చేస్తారు అని చెప్పారు.జాతి యావత్తూ గర్వించే ఏరియాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని, అంబేద్కర్ కోరుకున్న ఆశయాలను సీఎం జగన్ నెరవేర్చు తున్నారని అన్నారు. అంబేద్కర్ భావజాలం ఈ సమాజానికి ఉపయోగపడేలా చేయాలనేది మా ప్రభుత్వ ఉద్దేశం అని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహం పెడతానని చెప్పి చంద్రబాబు మోసం చేశారు అనే విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఎక్కడో ముళ్ల పొదల్లో అంబేద్కర్ విగ్రహం పెట్టడానికి చంద్రబాబు ప్రయత్నం చేశారు అని మేరుగు నాగార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.400 కోట్లతో అంబేద్కర్ విగ్రహం అవసరమా? అని చంద్రబాబు అడగటం సిగ్గుచేటని, ఐదేళ్ళు అధికారం ఉన్నా చంద్రబాబు కావాలనే అంబేద్కర్ విగ్రహం పెట్టలేదని దుయ్యబట్టారు.



నేషనల్ క్రైం రిపోర్టు చూస్తే చంద్రబాబు హయాంలో దళితులపై ఎన్ని దాడులు జరిగాయో తెలుస్తుందని అన్నారు . కానీ సీఎం జగన్ పేద ప్రజలకు పునరంకితమై పని చేస్తున్నారని పేర్కొన్నారు.

సీఎం జగన్ చేపట్టిన సంస్కరణలకు నిలువెత్తు నిదర్శనం అంబేద్కర్ విగ్రహమని సంతనూతల ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు అన్నారు. దళితుల ఆత్మగౌరవం అంబేద్కర్ అని ఉద్ఘాటించారు.

# వైసీపీ నాలుగో జాబితా విడుదల.

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 18:

సిఎం జగన్ నాలుగో జాబితా విడుదల చేశారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఇన్‌ఛార్జ్‌ల మార్పులు చేర్పులతో జాబితా విడుదల చేశారు. మంత్రి బోత్స సత్యనారాయణ ఈ జాబితాను మీడియాకు తెలిపారు.ఒక ఎంపీ, 8 మంది ఎమ్మెల్యే నియోజకవర్గాలకు సంబంధించి ఇన్‌ఛార్జ్‌లను ప్రకటించారు.



చిత్తూరు (ఎంపీ) - నారాయణస్వామి
సింగనమల - వీరాంజనేయులు
తిరువూరు (ఎస్సీ)- స్వామిదాస్
నందికొట్కూరు - సుధీర్ దారా
కొవ్వూరు - తలారి వెంకట్రావ్
కనిగిరి నారాయణ యాదవ్
గోపాలపురం (ఎస్సీ) - తానేటి వనిత
మడకశిర (ఎస్సీ) -ఈరలక్కప్ప
జీడీ నెల్లూరు (ఎస్సీ) - రెడ్డప్ప

## రూ.500 నోటుపై

# గాంధీ బొమ్మ స్థానంలో శ్రీరాముడు..?




ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 18:

జనవరి 22న కొత్త కరెన్సీ నోట్లు జారీ చేస్తారా..?

కరెన్సీ నోటుపై ఉన్న మహాత్మా గాంధీ బొమ్మ స్థానంలో శ్రీరాముడు, అయోధ్య ఆలయం ఉన్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం రోజున ఈ కొత్త నోట్లను జారీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. అయితే ఇదంతా ఉత్తుత్తి ప్రచారమేనని తెలుస్తోంది. ఇప్పటి వరకూ ఈ విషయమై రిజర్వ్ బ్యాంక్ నుంచి జనవరి 22న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం కరెన్సీ నోట్లపైనా శ్రీరాముడి ఫొటో ఉంటుందనే ప్రచారం మార్ఫింగ్ చేసిన ఫొటోను వైరల్ చేస్తున్న జనాలు

జనవరి 22న అయోధ్య రామమందిరం ప్రారంభం కానుంది. ప్రాణప్రతిష్ట కార్యక్రమం కోసం చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్నాయి. శిల్పి అరుణ్ యోగ్‌రాజ్ చెక్కిన బాల రాముడి శిల్పాన్ని అయోధ్యలో ప్రతిష్టించనున్నారు. ఇప్పటికే ప్రజలంతా రామ నామ స్మరణలో మునిగి తేలుతున్నారు. రామ మందిర ప్రారంభోత్సవంలో.. దేశం మొత్తం ఈ కార్యక్రమంలో పాలు పంచుకోనుంది. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం కోసం ఇప్పటికే పలువురికి ఆహ్వానాలు అందాయి.

అయోధ్యలో రామ మందిర ప్రారంభమవుతోన్న వేళ.. సోషల్ మీడియాలో ఓ వార్త కూడా చక్కర్లు కొడుతోంది. కరెన్సీ నోట్లపై జాతిపిత మహాత్మా గాంధీ చిత్రం ఉంటుండగా... గాంధీ స్థానంలో శ్రీరాముడి చిత్రంతో కూడిన రూ.500 నోట్ సోషల్ మీడియాలో దర్శనం ఇస్తోంది. ఓవైపు రాముడు, మరోవైపు ఎర్రకోట స్థానంలో అయోధ్య ఆలయ నమూనా, స్వచ్ఛ భారత్ అని గాంధీజీ కళ్ల జోడు ఉండే ప్రదేశంలో రాముడి బాణంతో కూడిన రూ.500 నోటు ఫొటో వైరల్ వాట్సాప్‌లో అవుతోంది. జనవరి 22న ఈ కొత్త నోటును జారీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది.

అయితే ఇదంతా ఫేక్ ప్రచారం అని తెలుస్తోంది. ఇప్పటి వరకూ కొత్త కరెన్సీ నోటుపై రిజర్వ్ బ్యాంక్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. 1996లో కరెన్సీ నోట్లపై అశోకుడి స్థూపం స్థానంలో మహాత్మా గాంధీ సిరీస్‌ను ఆర్బీఐ ప్రారంభించింది. అప్పటి నుంచి కరెన్సీ నోట్లపై గాంధీజీ చిత్రమే ఉంటోంది. గాంధీజీ చిత్రం స్థానంలో రవీంద్రనాథ్ ఠాగూర్, అబ్దుల్ కలాం లాంటి ప్రముఖుల ఫొటోలను కరెన్సీ నోట్లపై ముద్రిస్తారని ఏడాదిన్నర క్రితం ప్రచారం జరిగింది. అయితే అలాంటిదేం లేదని రిజర్వ్ బ్యాంక్ వివరణ ఇచ్చింది.

ఇప్పుడు కూడా శ్రీరాముడి ఫొటోతో కరెన్సీ నోటును తీసుకొస్తామని రిజర్వ్ బ్యాంక్ ప్రకటించలేదు. ఆర్బీఐ వెబ్‌సైట్‌లో మహాత్మా గాంధీ కరెన్సీ సిరీస్ ప్రస్తావన మాత్రమే ఉంది. రివర్స్ ఇమేజింగ్ ద్వారా ప్రయత్నించి చూడగా.. ఒరిజినల్ రూ.500 నోటును ఇలా మార్ఫింగ్ చేశారని అర్థమవుతోంది. ఇది కేవలం ఎడిటింగ్ చేసిన ఫొటో మాత్రమేనని దీన్ని బట్టి చెప్పొచ్చు. ఈ ఎడిట్ ఫొటోను వాట్సప్ యూనివర్సిటీ ఫార్వార్డ్ చేస్తోంది. ఫ్యాక్ట్ చెక్ నిర్వహించే ఫ్యాక్ట్ లీ సైతం ఇది డిజిటల్‌గా ఎడిట్ చేసిన నోటు అని తేల్చింది. ఆర్బీఐ నుంచి అధికారిక ప్రకటన వస్తేనే కరెన్సీ నోట్‌పై శ్రీరాముడు, అయోధ్య చిత్రాలున్న వార్తకు విశ్వసనీయత ఉంటుంది. కాబట్టి ఎడిట్ చేసిన ఇలాంటి ఫేక్ ఇమేజ్‌లను ప్రజలు నమ్మకపోవడమే మంచిది.

# ఇళ్ల లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్.

**-జిల్లాలో 10,760 మందికి రూ.84.44 లక్షల లబ్ధి.**

**-జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 18:
పేద అక్కచెల్లెమ్మలకు అండగా నిలుస్తూ వారి స్వంత ఇంటి కలను నిజం చేస్తూ... నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు కింద జిల్లాలో 10,760 మందికి 84.44 లక్షల రూపాయల వడ్డీ రీయింబర్స్‌మెంట్ లబ్ధిని చేకూర్చామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు కింద 12.77 లక్షల మందికి రూ.4,500.19 కోట్ల బ్యాంకు రుణం అందించి అందులో ఈ దఫా అర్హులైన 4,07,323 మంది లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్ కింద రూ.46.90 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి జమ చేసే కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, హౌసింగ్ పిడి వెంకటసుబ్బయ్య, హౌసింగ్ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ “నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు” వడ్డీ రీయింబర్స్మెంట్ కింద 84.44 లక్షల రూపాయలను 10,760 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జమచేసారన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 37,488 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు 132 కోట్ల 7 లక్షల రూపాయల రుణాలు అందించడం జరిగిందన్నారు. అందులో అర్హులైన 10,760 మంది లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్మెంట్ కింద 84.44 లక్షల రూపాయలను జమ చేశామన్నారు. ఇప్పటికే ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులు తమ తోటి లబ్ధిదారులకు కూడా అవగాహన కల్పించి సగంలో ఉన్న, మొదలుకాని ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా




అవగాహన కల్పించాలన్నారు. 35 వేల రూపాయలు చొప్పున అడ్వాన్స్ తీసుకోని వారు కూడా తీసుకునేలా వారికి తెలియజేయాలన్నారు. ప్రభుత్వం అందించిన వడ్డీ రీయింబర్స్మెంట్ ని లబ్ధిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.
అనంతరం జిల్లా కలెక్టర్, హౌసింగ్ పి.డి తదితరులు లబ్ధిదారులకు 84.44 లక్షల రూపాయల మెగా చెక్కును పంపిణీ చేసారు.

# నిష్పక్షపాత, పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి.

**-ఈఆర్ఓ లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 18:
ఈనెల 22వ తేదీ ప్రచురితయ్యే తుది ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులకు తావు లేకుండా నిష్పక్షపాత, పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పనపై సీరియస్ గా తీసుకొని ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ నియోజకవర్గ ఈఆర్వోలను ఆదేశించారు.
గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎలక్ట్రోరల్ రోల్, పోలింగ్ స్టేషన్లలో మౌలిక వసతులు, జాతీయ ఓటర్ల దినోత్సవ ఏర్పాట్లు, ఎన్నికల సన్నద్ధత, పోలింగ్ అధికారులకు శిక్షణ తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ.. జిల్లాలో ఓటరు జాబితా సవరణలో భాగంగా అభ్యంతరాలపై అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శక, నిష్పక్షపాత ఓటర్ల జాబితా రూపొందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈఆర్వోలను ఆదేశించారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులు, పత్రికల్లో వచ్చిన ప్రతికూల వార్తల అంశాలపై క్షేత్రస్థాయిలో బిఎల్వోలతో పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 22 వ తేదీ తుది ఓటర్ల జాబితా ప్రచురణ అయిన తరువాత తప్పులు దొర్లితే సంబంధిత ఈఆర్ఓ లపై చర్యలు తప్పవన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ర్యాంపులు, టాయిలెట్స్ త్రాగునీరు, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలపై నియోజకవర్గ స్పెషల్ అధికారులు పర్యవేక్షించి నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. నియోజకవర్గాలలో ఈవీఎంల వినియోగంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి అంశాన్ని సంబంధిత అధికారులు సీరియస్ గా తీసుకొని పనులు చేపట్టాలని ఇందులో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని, ఓటు హక్కు ప్రాధాన్యతపై స్వీప్ కార్యక్రమాల ద్వారా



విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈనెల 25వ తేదీ అన్ని పోలింగ్ కేంద్రాలలో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత ఈఆర్ఓ లను ఆదేశించారు.
ఈ సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు, నియోజకవర్గ స్పెషల్ అధికారులు, ఎన్నికలకు సంబంధించిన అన్ని కమిటీల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# యాంటీ ఎక్స్ట్రిమిస్ట్ ట్రైనింగ్ ప్రోగ్రాం నందు ప్రతిభ కనపరచిన నంద్యాల జిల్లా పోలీసులు.

**-ఓవరాల్ ఛాంపియన్ షిప్ లో రెండవ స్థానం సాధించిన ఎం.యువరాజు.**

**-ఇండోర్ విభాగం నందు అత్యంత ప్రతిభ కనపరచిన ఏం.ప్రదీప్ నాయక్. -జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 18:
ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విశాఖపట్టణం నందు గ్రేహౌండ్స్ క్యాంప్ నందు 2023 సంవత్సరంలో నవంబర్ 18 వ తేదీ నుండి 2024 జనవరి 02 వ తేదీ వరకు నిర్వహించిన యాంటీ ఎక్స్ట్రిమిస్ట్ ట్రైనింగ్ ప్రోగ్రాం కు నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా నుండి 05 మంది స్పెషల్ పార్టీ పోలీసులను పంపించడం జరిగింది.ఈ ట్రైనింగ్ క్యాంపు నందు మావోయిస్టు కదలికలు, కూంబింగ్ నందు మావోయిస్టులు ఎదురు పడినప్పుడు తీసుకోవలసిన జాగ్రతలు,కాల్పులు ఎప్పుడు,ఎలా జరపాలి అని,ఫైరింగ్ నందు శిక్షణ,ఇండోర్ విభాగంలో మ్యాప్ రీడింగ్, ఫీల్డ్ క్రోఫ్ట్,ఆంబుష్,కార్డన్ సర్చ్,ఆయుదాలలో అనుసరించే వ్యూహం మొదలగు విభాగాల యందు దాదాపు 45 రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరిగింది.ఇందులో ఒకరు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు కాగా 04 సివిల్ పోలీసులకు శిక్షణ ఇవ్వడం



జరిగింది.ఇందులో అత్యంత ప్రతిభ కనపరచి బెస్ట్ ఇండోర్ విభాగం నందు,ఓవరాల్ ఛాంపియన్ షిప్ లో బహుమతులు పొందడం జరిగింది.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయం నందు ప్రశంస పత్రాలతో వారిని అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మీరు నేర్చుకున్న మెలకువలను జిల్లా జరుగనున్న మొబులైజేషన్ కార్యక్రమంలో జిల్లాలోని పోలీసుకు నేర్పించాలని




,మీ యొక్క సేవలు జిల్లాకు అందించాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి.వెంకటరాముడు ఏఆర్ అడిషనల్ ఎస్పి చంద్రబాబు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి సంతోష్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి18:
ఎన్టీఆర్ సంక్షేమ పాలనకు ఆద్యుడని తెలుగుదేశం పార్టీ నంద్యాల ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పులమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు తులసి రెడ్డి ఏవి.ఆర్ ప్రసాద్. వెదుర్ల రామచంద్రరావు మాజీ విత్తనాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్ ఏవి సుబ్బరెడ్డి



నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి. ఫిరోజ్ పట్టణ




అధ్యక్షులు మనియర్ ఖలీల్ పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాజీ సీఎం ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన భూమా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 18: జిల్లా కేంద్రం లోని మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి నివాసం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి ఎన్టీఆర్ కాంప్లెక్స్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందం రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వెలుగోడు రిజర్వాయర్ వలన తెలుగు గంగా రైతులకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుంది, దీనికి ముఖ్య కారణం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. అలాగే తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళని చెప్పిన గొప్ప నాయకుడు తారక రామారావు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మండల లీడర్లు, టీడీపీ కార్యకర్తలు,ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు.

# నందివర్గం సబ్-ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పి. తిరుపాలు.

**-నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన పి. తిరుపాలు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 18:
సాధారణ బదిలీలో భాగంగా దొర్నిపాడు పోలీసు స్టేషన్ నందు సబ్-ఇన్స్పెక్టర్ గా పనిచేస్తు నందివర్గం పోలీసు స్టేషన్ కు బదిలీ అయిన పి. తిరుపాలు. నందివర్గం పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించిన అనంతరం నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డిని, అడిషనల్ ఎస్పీ జి.వెంకటరాముడుని జిల్లా పోలీస్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.




# చెక్ పోస్ట్ వద్ద విస్తృత తనిఖీలు చేపట్టిన పోలీసులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 18:
నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు నేడు నంద్యాల జిల్లాలో అన్నీ పోలీసు స్టేషన్ పరీదులలో చెక్ పోస్ట్ ల వద్ద పోలీసులు,సెబ్ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టడం జరిగింది.ఈ తనిఖీలలో భాగంగా నాటు సారాయిపై ఎన్ఫోర్స్మెంట్ లో బాగంగా విస్తృత దాడులు నిర్వహించడం



జరిగింది.నాటు సారాయి పై తయారీ,రవాణా,అమ్మకం దారులపై ,నాటు సారా స్థావరాలపై తనిఖీలు నిర్వహించిన పోలీసులు సెబ్ అదికారులు 20 కేసులు నమోదు చేసి 23 మంది ముద్దాయిలను అరెస్ట్ చెయ్యడం జరిగింది. వారి వద్ద నుండి 122 లీటర్ల సారాయిని సీజ్ చెయ్యడం జరిగింది.ఇందులో డిపిఎల్ కేసులలో 09 నమోదు చేసి 116 మద్యం బాటిళ్ళను మరియు 03 ఎన్ డి పి ఎల్ కేసులు నమోదు కావడంతోపాటు 79 కర్ణాటక మద్యం బాటిళు ,, 09 తెలంగాణాకు చెందిన 09 మద్యం బాటిళ్లను మొత్తం 204 మద్యం బాటిళ్ళు సీజ్ చెయ్యడం జరిగింది.నంద్యాల 1 టౌన్ మరియు ప్యాపిలి పోలీసు స్టేషన్ పరీదులలో మట్కా కేసు నమోదు కాగా వారి వద్ద నుండి 3,520/- రూపాయాలు స్వాదీనం చేసుకోవడం జరిగింది.నంద్యాల జిల్లాలోని అన్నీ పోలీసు స్టేషన్ పరిధిలలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లో బాగంగా పోలీసు అదికారులు వారి సిబ్బంది సహాయంతో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు చేపట్టగా 16 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చెయ్యడంతో పాటు 08 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేయడం జరిగింది. నేడు 80 బైండోవర్ కేసులు నమోదు చేసి సంభందిత అధికారుల వద్ద హాజరు పరచడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఎవరైనా నాటు సారాయిని తయారీ,రవాణా,విక్రయం చేసినవారిపై , చట్ట వ్యతిరేఖ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీగారు హెచ్చరించారు.



# తెలకపల్లి నరసింహయ్య ఆశయ సాధన కోసం ప్రతి పార్టీ సభ్యుడు కృషి చేయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 18:
ఉమ్మడి కర్నూలు జిల్లా ఉద్యమ నిర్మాత కామ్రేడ్ తెలకపల్లి నరసింహయ్య ఐదో వర్ధంతి సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయం నరసింహయ్య భవన్లో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ నరసింహాయ్య గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సమావేశానికి పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు మస్తాన్వలి, పార్టీ సీనియర్ నాయకులు ముద్దులు ,శంకరయ్య ,గౌస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ పార్టీ చీలికల తర్వాత జిల్లాలో ఒంటరిగా జిల్లా వ్యాప్తంగా తిరిగి కర్నూలు, నంద్యాల ఆదోని ఆత్మకూరు ప్రాంతాల్లో యువకులను సమీకరించి ఉద్యమాన్ని నిర్మించారని అన్నారు .అగ్రవర్ణాల్లో జన్మించిన అట్టడుగు పేదల అభివృద్ధి కొరకు, కుల మతాలు లేని పేద, ధనిక తారతమ్యం లేని సమ సమాజం కొరకు ఆయన జీవితాంతం కృషి చేశారని అన్నారు. కార్యకర్తలను తయారు చేయడమే ఆయనకున్న ప్రత్యేక లక్షణం అని అన్నారు. ఈరోజు జిల్లాలో సిపిఎం పార్టీ దాని ప్రజా సంఘాలు




విస్తరించడానికి ఆయన కృషి ప్రధాన కారణమని వారన్నారు. పార్టీ సీనియర్ నాయకులు తోట మద్దులు మాట్లాడుతూ ఎంతో నిరాడంబరంగా ఉంటూ అహర్నిశలు పార్టీ నిర్మాణం కొరకు రాత్రి పగలు కృషి చేసిన మహానీయుడు నరసింహయ్యని వారన్నారు. సీనియర్ న్యాయవాది శంకరయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ విడిపోయిన తర్వాత ,నక్సల్స్ కూడా విడిపోయిన తర్వాత జిల్లాలో కొంతమంది నాయకులు ఉన్న వారు కూడా ఉద్యమంలో పని చేయనందున నరసింహయ్య ఒకరే ఆటుపోట్లను తట్టుకొని ఉద్యమాన్ని నిర్మించారని,ఎమర్జెన్సీ కాలంలో కూడా కార్యక్రమాలు నిర్వహించే వారిని వారన్నారు. నరసింహాయఆశయ స్ఫూర్తి కొరకు అధ్యయనం ప్రధానంగా చేయాలని వారు అన్నారు. సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మస్తాన్వలి మాట్లాడుతూ ప్రజల మధ్యలో చీలికలు తెచ్చే బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన వారే నరసింహయ్య గారి ఆశయానికి స్ఫూర్తిగా నిలుస్తామని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డి లక్ష్మణ్ జైలాన్ శ్రీనివాసులు శివ తదితరులు పాల్గొన్నారు.

# తుది జాబితాలో శెట్టి విజయ్ కుమార్ పేరు.

**- ఓటు బ్యాంకు వైపే ప్రధాన పార్టీల అడుగులు. - నంద్యాల జిల్లాలో 3 లక్షలకు పైగా బలిజ, కాపుల ఓటర్లు.**


**- ఇప్పటికే ఎంపి, ఎమ్మెల్యే రేసులో బలిజ సంఘం నేత శెట్టి విజయ్ కుమార్ పేరు.**

**- త్వరలోనే బలిజ అభ్యర్థుల పేర్లను ఖరారు చేయనున్న టీడిపి, జనసేన పార్టీలు.**

**- రసవత్తరంగా మారనున్న నంద్యాల రాజకీయం.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 18:
ఈ ఏడాది వేసవి కాలంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు వాడీ వే'ఢీ'గా జరగనున్నాయి. ఇప్పటికే అభ్యర్థుల ను ప్రకటించే పనిలో ప్రధాన పార్టీలు నిమగ్నమయ్యాయి. ఓటు బ్యాంక్ గల సామాజిక వర్గాల ప్రజలను బరిలో దించడం లేదా వారి ఓట్లను క్యాష్ చేసుకునేందుకు పార్టీలు సమయత్తమయ్యాయని చెప్పవచ్చు. దీంతో నంద్యాల రాజకీయం రసవత్తరంగా మారనుంది.నంద్యాల జిల్లాలో 3లక్షల పైగా మంది బలిజ, కాపు సామాజిక వర్గ ఓటర్లు ఉన్నారు. వీరందరూ ఒకే మాటపై, ఒకే తాటి పై ఉన్నట్లు తెలిసింది. తమలో సామాజిక వర్గంలో ఎంపి, ఎమ్మెల్యే టికెట్స్ ఇస్తేనే తాము మద్దతు తెలుపుతామని చెప్పారు. దీంతో టీడిపి, జనసేన పార్టీలు బలిజ, కాపు వర్గాల నుండి బలమైన నాయకుడిని ఎంపిక చేసే పనిలో పడ్డాయి. ప్రస్తుతానికి ప్రముఖ వ్యాపారవేత్త, బలిజ సంఘం నేత ఆర్రా కన్స్ట్రక్షన్ లిమిటెడ్ అధినేత, ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి విజయకుమార్ కు జనసేన పార్టీ ఎమ్మెల్యే లేదా ఎంపీ సీటు ఆఫర్ చేస్తుందని. త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారని సమాచారం. మాజీ హెూంమంత్రి, కె ఎస్ ఎస్ వ్యవస్థాపకుడు చేగొండి హరి రామ జోగయ్య, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ఇచ్చిన అభ్యర్థులలో నంద్యాల జిల్లా నుండి శెట్టి విజయకుమార్ పేరే ఉండడం గమనించాల్సిన విషయం.

బలిజ, కాపులకు ఏమ్మెల్యే, ఎంపి సీట్లు ఇస్తే విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరి కొద్ది రోజుల్లో బలిజ, కాపులకు అభ్యర్థుల పేర్లు అధికారికంగా అనౌన్స్ కానున్నాయి అని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.



# విజిలెన్స్ అధికారులు సీజ్ చేసిన బియ్యంను పేదలకు పంపిణీ చేయాలి- సిపిఐ డిమాండ్.

ఆంధ్ర ప్రగతి కర్నూలు జనవరి 18:
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ఈరోజు కలెక్టర్ ఆఫీస్ ముందర నగర సహాయ కార్యదర్శి సి మహేష్ అధ్యక్షుడు ధర్నా జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతులుగా హాజరైన సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు జగన్నాథం కామ్రేడ్ కే జగన్నాథం సిపిఐ నగర కార్యదర్శి
పి. రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ.. కర్నూలు నగరంలో జిల్లాలో విజిలెన్స్ అధికారులు బియ్యం పట్టుకొని సీజ్ చేసిన బియ్యము ను దాదాపుగా 5000 బస్తాలు మగ్గిపోతున్నాయని వాటిని తక్షణమే పేదలకు పంపిణీ చేయాలని ఈరోజు కర్నూల్ కలెక్టరేట్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరిగినది రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు జిల్లా అను కరువు జిల్లాగా ప్రకటించి ఇప్పటిదాకా కరువు సహాయక చర్యలు చేపట్టకపోవడం చాలా సిగ్గుచేటని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే కరువు సహాయక చర్యల్లో భాగంగా సీజ్ చేసిన ఐదు వేల బియ్యపు బస్తాలను పేదలకు పేద మధ్యతరగతి రైతాంగానికి ప్రతి కుటుంబానికి 50 కేజీలు బియ్యం ను పంపిణీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గోడంలో మగ్గిపోతున్న బియ్యాన్ని పందికొక్కులు ఎలుకలు తినడం ఏమోగానీ గోడం అధికారులు సీజ్ చేసిన బియ్యం ను బ్లాక్ మార్కెట్ కు తరలించి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని తక్షణమే బీఎఫ్ గోడౌన్ లో బియ్యం గోడౌన్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి సంబంధిత అధికారులపై అక్రమాలకు బాధ్యులైన వారిపై అక్రమంగా రవాణా చేసిన లారీ యజమానులపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని అవినీతి అక్రమాలకు



పాల్పడిన గోడం అధికారులను సస్పెండ్ చేసి రికవరీ చేయాలని ధర్నా సందర్భంగా సిపిఐ పార్టీగా డిమాండ్ చేశారు.ధర్నా అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ గారైన నారపరెడ్డి మౌర్య కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది అవినీతి అక్రమాలపై విచార జరిపించాలని ఆమెని కోరడం జరిగినది. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఏవైనా అక్రమాలు జరిగి ఉంటే తగు చర్యలు తీసుకొని విచారణ చేయించి తగు చర్యలు తీసుకుంటామని సిపిఐ నాయకులకు హామీ ఇవ్వడం జరిగినది ధర్నా కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి బి శ్రీనివాసరావుకార్యవర్గ సభ్యులు నాగరాజు కుమార్ ఈశ్వర్ అన్వర్ ఈశ్వర్ మల్లన్న
జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు ఏఐటీయూసీ నగరా నాయకులు కిట్టు రామాంజి శశికళ బాబయ్య సురేంద్రరామాంజి మరియు మహిళలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.






# ఆర్ ఎస్ యు నూతన క్యాలెండర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే శిల్పా రవి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 18:
రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ 2024 నూతన క్యాలెండర్ ను నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి విడుదల చేశారు. విద్యార్థిల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఆర్ ఎస్ యు నాయకులను అభినందించడం జరిగింది.రాష్ట్ర కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు నూతన సంవత్సరంలో అన్ని రంగాల్లో విజయం సాధించాలని టెన్త్ క్లాస్ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మణికంఠ నాయకులు పాల్గొన్నారు.

# జిఎన్ఆర్ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 18:
సమాజమే దేవాలయం ప్రజలే దేవుళు ్ళ అని నమ్మే మన అన్న నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి సందర్భంగా మన నంద్యాలటిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గోగిశెట్టి నరసింహారావు ఆదేశాల మేరకు జిఎన్ఆర్ యువదలం నేతృత్వంలో



విజయ బ్లడ్ బ్యాంక్ నందు ఉచిత రక్తదాన శిబిరము నిర్వహించడం జరిగినది. జిఎన్ఆర్ అభిమానులు మరియు నందమూరి అభిమానులు స్వచ్ఛందంగా 30 మంది రక్తదానం చేయడం జరిగినది. అలాగే పరివర్తన లైఫ్ సెంటర్ నందు ఎయిడ్స్ బాధిత పిల్లల కు మరియు సెయింట్అన్స్ మానసిక వికలాంగులకు ఉచితంగా బెడ్షీట్లు పండ్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంజీవ్ డాక్టర్ శ్యామల మరియు వారి మిత్రబృందం మరియు టీడీపీ కార్యకర్తలు సభ్యులు, చింతకుంట రాముడు శివ మనోహర్ శ్రీకాంత్ కిషోర్ నజీర్ ఇస్మాయిల్ రాజు మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

# మహిళలకు అందని మహిళా మార్ట్ డబ్బులు .

**-ప్రతి పైసా పొదుపు సభ్యులకు అందించాలి.**

**-వై కె పి ఏపిఎం పుణ్యవతి**

ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల జనవరి 18:
మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల పొదుపు మహిళలు మహిళా మార్ట్ ఏర్పాటు కోసం అందించిన డబ్బులను తిరిగి వారికి చెల్లిస్తున్నట్లు శిరివెళ్ళ మండల వెలుగు ఏపిఎం పుణ్యవతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పొదుపు గ్రూపులో గ్రూపు సభ్యులకు లీడర్లకు సంబంధించిన మహిళా మార్ట్ డబ్బులు బ్యాంకు ఖాతాలో వేసినట్లు ఆమె పేర్కొన్నారు . మహిళా మార్ట్ ఏర్పాటు నిర్ణయం వెనుకకు తీసుకున్నట్లు శిరివెళ్ల లో మహిళా మార్ట్ నిర్మాణం కోసం 300 రూపాయలు చెల్లించిన ప్రతి మహిళకు తిరిగి అందించాలని ఆయా , ఆయా,గ్రామాల పరిధిలోని వివోఏలను ఆదేశించారు . శిరివెళ్ళ మండల పరిధిలోని 1453 పొదుపు మహిళా గ్రూపులకు15,570 మంది సభ్యులకు సంబంధించి 24 లక్షల 31 వేల రూపాయలు ఒక్కొక్కరికి 300 రూపాయలు వారి వారి పొదుపు గ్రూపులో జమ చేసినట్లు పేర్కొన్నారు. ఈపాటికే పొదుపు మహిళలకు అంది ఉండాలని మహిళా మార్ట్ సంబంధించిన డబ్బులు అందని మహిళలకు అందించి పొదుపు మహిళల నుండి ఫిర్యాదులు రాకుండా డబ్బులు తిరిగి చెల్లించాలన్నారు..మహిళా మార్ట్ సంబంధిం

# అక్రమ మద్యం అమ్ముతూ.. పట్టుబడిన ఎమ్మెల్యే అనుచరుడు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 18:
నంద్యాల జిల్లాలోని ఒక నియోజకవర్గ ఎమ్మెల్యే దగ్గర ప్రైవేట్ సెక్యూరిటీ గా పనిచేసే చంద్రాయుడు అనే వ్యక్తి తెలంగాణ మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తూ..సెబ్ అధికారులకు గురువారం పట్టుబడ్డారు. అతన్ని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. అయితే ఆయన పేరును అధికారులు బయటకు పొక్కనీయడం లేదు. గత కొన్నేళ్ల నుంచి తెలంగాణ మద్యం అక్రమంగా తీసుకొచ్చి విక్రయిస్తు



వ్యాపారం గుట్టుగా సాగించడంతో సెబ్ అధికారులు చేసిన దాడులలో ఎమ్మెల్యే అనుచరుడు పట్టుబడినట్లు సమాచారం సమాచారం.



# నంద్యాల అసెంబ్లీ నుండి పోటీకి సై అంటున్న

# అభిరుచి మధు

- ప్రజా సేవలతోనే ప్రత్యేక గుర్తింపు. - పార్టీ ఏదైనా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం.
- మొదటి నుంచి అభిరుచి సేవాసమితి ద్వారా సేవా కార్యక్రమాలు.
- సేవ చేయడానికె రాజకీయాల్లోకి వచ్చా. -ఈ ఎన్నికల్లో ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ.
- ప్రజలకు సేవ చేసే వారిని ఆశీర్వదించాలంటున్న అభిరుచి మధు.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 18:** నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని దొర్నిపాడు మండలం బుర్రారెడ్డిపల్లె. గ్రామంలోని ఓ రైతు కుటుంబమైన పెద్ద చెంచయ్య, శేషమ్మ దంపతులకు ఎడుగురు సంతానం. అందులో ఇద్దరు మగ సంతానం కాగా, మరో ఐదుగురు ఆడ సంతానం. మగ సంతానంలో మొదటి సంతానం వెంకట సుబ్బా నాయుడు, రెండవ సంతానం గుండాల మధుసూధనరావు, ఆరుగాలం పంట సాగు పై ఆధారపడి ఉన్న కుటుంబంలో గుండాల మధుసూదనరావు రాజకీయాలపై ఆసక్తి పెంచుకుంటూ వచ్చారు. వ్యాపార రీత్యా 33 సంవత్సరాల క్రితం నంద్యాలకు చేరుకొని హెూటల్ రంగంలో ప్రవేశించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట అభిరుచి పేరుతో హెూటల్ ను స్థాపించారు. అదే అభిరుచి ఆయన ఇంటి పేరుగా మారిపోయింది. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో అభిరుచి మధు భూమా నాగిరెడ్డి వెంట నడిచారు. ఆయన సేవలను గుర్తించి తెలుగుదేశం పార్టీ పదవులను కట్టబెట్టింది. జిల్లా ఉపాధ్యక్షుడిగా, జిల్లా కార్యదర్శిగా పని చేశారు. పార్టీలో ఆయన ఎదుగుదలకు అడ్డంకులు రావడంతో 2019 సంవత్సరంలో బిజెపిలో చేరారు. అభిరుచి సేవా సమితి పేరిట సేవా కార్యక్రమాలతో తనదైన ముద్రను సాధించారు. పార్టీ ఏదైనా ప్రజా సేవకే ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. సేవలతో ప్రత్యేక గుర్తింపును సాధించారు. ప్రధాన పార్టీల ముఖ్య నేతలతో నేరుగా పరిచాయాలు పెంచుకుంటూ వస్తున్నారు. కృష్ణాజిల్లా గుడివాడకు చెందిన మాధవితో వివాహం... ఇద్దరు కుమారులు మనీష్ చౌదరి, శ్రీకర్ చౌదరిలు అమెరికాలో ఎంబిఎ చేస్తున్నారు. మాస్ లీడర్ గా రాజకీయ ఆరంగేట్రం చేసిన అభిరుచి మధు అటు టిడిపి ఇటు బిజెపి పార్టీలలో అంచలంచలుగా ఎదురుగా క్లాస్ లీడర్ గా మారారు. ప్రజలకు మరింత సేవ చేసేందుకు నేరుగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్న నేపథ్యంలో అందిస్తున్న కథనం ఇది.



బుర్రారెడ్డిపల్లెలో మోతుబరి రైతు పెద్ద చెంచయ్య రెండవ కుమారుడైన మధుసూధనరావు 1991 నుంచి రాజకీయాల్లో అడుగు పెట్టారు. దివంగత భూమా నాగిరెడ్డి అనుచరుడి గా తెదేపాలో దొర్నిపాడు మండలంలో నాయకుడుగా కొనసాగారు. ఆళ్లగడ్డ రాజకీయాల్లో తనకంటూ ఒక గుర్తింపును సాధించారు. వ్యాపార రీత్యా 25 సంవత్సరాల క్రితం నంద్యాలకు వచ్చి స్థిరపడ్డారు. హెూటల్ రంగంలో మొదట అడుగు పెట్టిన మధు అభిరుచి పేరుతో హెూటల్ ను స్థాపించారు. రాజకీయాల్లో కొనసాగుతూ వ్యాపార రంగంలో అంచలంచలుగా ఎదుగుతూ వచ్చారు. మొదట్లో ఉమ్మడి కర్నూలు జిల్లాలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా ఆపై జిల్లా కార్యదర్శిగా పని చేసి అనుభవాన్ని సంపాదించుకున్నారు. అదే సమయంలో పార్టీ పెద్దలతో పరిచయాలు పెంచుకున్నారు. తెదేపా అధినేత చంద్రబాబుతో నేరుగా సంబంధాలు కొనసాగించారు. పార్టీలోని రాష్ట్ర, స్థాయి నేతలతో పరిచయాలను పెంచుకుంటూ వచ్చారు. ఆళ్లగడ్డ, నంద్యాల రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకుంటూ వస్తున్న సమయంలో పార్టీలో ఆయన ఎదుగుదలను జీర్ణించుకోలేని కొందరితో అణివేతకు గురయ్యానంటూ ఆయన ప్రస్తావించిన పలు సందర్భాలు ఉన్నాయి. 2019 వరకు టిడిపిలో కొనసాగిన ఆయన సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి లడ్డా సమక్షంలో పార్టీలో చేరారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ పర్యవేక్షణలో కొనసాగుతున్న భారతీయ నమో సంఘ్ రాష్ట్ర అధ్యక్షులుగా బిజెపి నియమించింది. భారతీయ నమో సంఘ్ ప్రధాన లక్ష్యమైన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తన వంతుగా కృషి చేస్తూ వచ్చారు. ఒకవైపు పార్టీ కార్యక్రమాలతో పాటు అభిరుచి సేవా సమితి పేరిట ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పెళ్ళిళ్లకు తాళిబొట్లు, పేద, బడుగు, బలహీన వర్గీయులకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నారు. సంక్రాంతి, క్రిస్మస్ పండుగల సమయాల్లో మహిళలకు చీరలను పంచుతారు. సంక్రాంతి ముగ్గుల పోటీలకు సహకారం అందిస్తూ సంస్కృతి, సంప్రదాయాలను ప్రాధాన్యత కల్పిస్తూ వస్తున్నారు. ప్రముఖ పత్రికా అధిపతులతో పరిచయాలను ఆయన కలిసి వచ్చాయి. రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బిజెపి ఆయనను నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ గా నియమించింది. బిజెపి ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహంగా ఉన్న అభిరుచి మధును కన్వీనర్ గా అధికారికంగా ప్రకటించడంతో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నారు. నంద్యాలలో పార్టీ కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షురాలు బైరెడ్డి శభరితో ప్రారంభించారు. అప్పటి నుంచి పార్టీ ఆదేశించిన కార్యక్రమాలను చేపడుతున్నారు. బిజెపి సీనియర్ నాయకులను కలుస్తూ సూచనలు సలహాలను స్వీకరిస్తున్నారు. పార్టీలోని యువతకు ప్రాధాన్యత కల్పిస్తూ



పార్టీని గ్రామ స్థాయిలోకి తీసుకొని వెళుతున్నారు. ప్రధానంగా కేంద్ర పథకాలను ప్రజల్లో అవగాహన కల్పిస్తూ వినూత్న కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగుబాటి పురందేశ్వరి నంద్యాల పర్యటన ఖారారు కావడంతో బిజెపి శ్రేణులు నూతన ఉత్సాహం ఉరకలేస్తున్నాయి. పార్టీలో ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ అభిరుచి మధు ముందుకు సాగుతున్నారు. ఎన్నికల రణరంగం లో నంద్యాల అసెంబ్లీ నుండి గెలుపొంది భారతీయ జనతా పార్టీ పెద్దలకు కానుకగా అందించేందుకు అభిరుచి మధు ప్రజల మధ్య ఉంటూ ప్రజాక్షేత్రంలో దూసుకుపోతూ గెలుపే లక్ష్యంగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు.









# బిజెపి ఆధ్వర్యంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాధర్నా.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 18:

నంద్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా రైతాంగం ఎదురు కుంటున్న సమస్య లపై మహా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమం నకు ముఖ్య అతిధులుగా కిసాన్ మోర్చా రాష్ట్ర రథ సారధి చిగురుపాటి కుమారస్వామి నంద్యాల బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి అభిరుచి మధు నంద్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు తాడి. రామక్రిష్ణ రెడ్డి అధ్యక్షతన జరిగింది..మన నంద్యాల జిల్లా రైతు సమస్యల పై కుమారస్వామి మాట్లాడుతు.. నంద్యాల కి వ్యవసాయ రంగం దేశం లోనే మన నంద్యాల నుండి కర్నూలు సోనామసూరి నంద్యాల సోనా మసూరి వడ్ల కు పెట్టింది పేరు అని ఇక్కడ నుండి రాష్ట్రము లోనే కాకుండా పక్క రాష్ట్రము వాళ్లు కూడా రైతు ల దగ్గిర ధాన్యం కొనుగోలు చేస్తుంటారు.

నంద్యాల పరిసర ప్రాంతం "సీడ్ హబ్ "గా రాష్ట్రానికే తలమానికం గా ఉంది. అలాగే ఈ వైస్సార్సీపీ ప్రభుత్వం కేంద్రం ఇచ్చే ప్రతి పథకం కు పేరు మార్చి రాష్ట్ర ప్రభుత్వ పథకం గా చెప్పుకొంటున్నారు.. అలాగే రైతు లకు సాగు మరియు త్రాగు నీటి ప్రాజెక్టు ల విషయం లో "అలగనూరు "జలాశయం డామేజ్ అయివుంటే కనీసం మరమ్మత్తులు చేయక పోవడంఈ ప్రభుత్వం నకు రైతులపై ప్రజలపై ఎంత చిత్త శుద్ధి ఉందొ తేటతెల్లం అయిందని అర్థం అవుతుందిఅని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖరస్టేట్ జనరల్ సెక్రటరీ సురేంద్ర రెడ్డిమైక్రో ఇరిగేషన్ స్టేట్ సెల్ సభ్యులు భూమా రాజశేఖర్ రెడ్డ సీనియర్ నాయకులు తూము శివా రెడ్డికిసాన్ మోర్చా నాయకులు రామక్రిష్ణ.నాగమద్ది లేటి ధనుంజయ రెడ్డి శివరామి రెడ్డిరామచంద్ర రెడ్డి గోపాల్ రెడ్డి మోహన్ రెడ్డి మహిళా మోర్చా నాయకురాలు బత్తిని స్వాతి మధుర మండ్ల గంగాధర్ గురు బ్రహ్మం మధు గోపాల్ రామమనోహర్ నాయుడు పట్టణ అధ్యక్షులు కాశెట్టి చంద్రశేఖర్ మద్దిలేటి స్వామిఆంజనేయులు శ్రీలక్ష్మి వెంకటేశ్వర్లు స్వామి గుప్త నరసప్ప గుర్రప్ప ఉపేంద్ర నాథ్ రెడ్డిబాల ముని తిరుపతితదితర నాయకులు పాల్గొన్నారు.

# ఏడాదికి మూడు పంటలు పండే పొలాలలో ప్రాజెక్టులు నిర్మించడం దారుణం.




ఆంధ్ర ప్రగతి బనగానపల్లె జనవరి 18: నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం..పాతపాడు మీరాపురం పంచాయితీ పరిధిలోహైడ్రో పవర్ ప్రాజెక్టు పేరుతో ఏడాదికి మూడు పంటలు పండే పొలా లో ఈ ప్రాజెక్టు నిర్మించడం దారుణం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి జి.సోమన్న హైడ్రో ఫ్లవర్ ప్రాజెక్ట్ పేరుతో రైతుల అనుమతి లేకుండా ప్రాజెక్టు పనులు ప్రారంభించి ఇలా చేయడం దారుణమని ఆయన అన్నారు. ఇప్పటికే సిమెంట్ ఫ్యాక్టరీ పేరుతో ఆ సమీపంలో ఉన్నటువంటి మైనింగ్ అంతా సిమెంట్ ఫ్యాక్టరీ వాళు గద్దలా తన్నుకుపోయారు రెండు మూడు ఎకరాలతో బ్రతికి ఇద్చుకుంటూ ఆ మైనింగ్లో పని చేసుకుని బ్రతుకు కొనసాగించేవారు ఇప్పుడు మైనింగ్ లేదు మరియు హైడ్రోఫ్లవర్ ప్రాజెక్టు పేరుతో దాదాపుగా 700 ఎకరాల భూమిని సేకరిస్తున్నారు.అని తెలిసి రైతులు ఆవేదన గురవుతున్నారు ఇంకొకసారి పునరాలోచించి నిర్ణయం తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు మాట్లాడుతూ మాకు ఉన్న బ్రతుకు ఈ భూమిలోని ఈ భూమిని వాళ్లు వాళ్లు లాక్కుంటే మాకు ఆత్మహత్యే శరణమని వారన్నారు మా ప్రాణాలు అయినా అర్పిస్తాం గానీ మేము మా భూములు ఇవ్వమని కరాకండిగా రైతులు చెప్తున్నారు దయచేసి రాష్ట్ర ప్రభుత్వం మా మనవి ఆలకించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సుబ్బారెడ్డి ఇమాములు సిపిఐ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి శివ నాగయ్య ప్రజాసంఘాల నాయకులు పత్తినగరం శివయ్య రైతులు విడుదల నారాయణరెడ్డి దోనపాటి వెంకటేశ్వర్లు విడుదల రామేశ్వర్ రెడ్డి గట్టు శేఖర్ ఎస్ శంకేశ్వర్ రెడ్డి ఎస్ రామచంద్ర రెడ్డి పర్లపాటి గోపాలకృష్ణ మీరాపురం నాగిరెడ్డి శివయ్య సంగు రామేశ్వర్ రెడ్డి వీరభద్రప్ప బిళ్ళ వెంకటస్వామి బండి పరమేశ్వర్ రెడ్డి బంగి మల్లికార్జున నక్క మద్దిలేటి కసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి సంఘు వెంకట్రామిరెడ్డి పూల మస్తాన్ దూలం తిమ్మారెడ్డి ఎలమంచి వెంకటనారాయణ ఇంకా రైతులు పాల్గొన్నారు.

# ఈ ప్రభుత్వంలో పేదవాడు కూడా పండుగ చేసుకోలేని పరిస్థితి దాపురించింది -చంద్రబాబు.

డీజిల్ ధరలు పెంచేయడం జరిగింది. మందు రేట్లు కూడా పెంచేశారు. ఈ ప్రభుత్వం వచ్చాక బాదుడే బాదుడు. పేదవాడు పండుగ కూడా చేసుకొని పరిస్థితి దాపరించింది.ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారు. ఆఖరికి చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి అని విమర్శించారు.ఇంటి పన్ను కూడా పెంచేశారు. ఆర్టీసీ రేట్లు పెంచేశారు. ఇలాగ అన్ని పెంచి మీకు పది రూపాయలు ఇచ్చి..మీ దగ్గర నుండి 100 రూపాయలు దోచేసుకుంటున్నారు అని వ్యాఖ్యానించారు. ఇది దోపిడీ ప్రభుత్వం తప్ప మరొకటి కాదని అన్నారు.

ఈ క్రమంలో ప్రశ్నిస్తుంటే కేసులు పెడుతున్నారు. అందరూ ధైర్యంగా ఉండండి ఇష్టానుసారంగా వ్యవహరించే వారికి వడ్డీతో సహా చెల్లిస్తాం. ఈ క్రమంలో సుపరిపాలన అంటే పేదవాడికి ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచి.. వాళ్లను ఆదుకునేది సరైన ప్రభుత్వం. ఇది పేదల ప్రభుత్వం కాదు... పేదల రక్తం తాగే ప్రభుత్వం.

ఆనాడే జగన్ అధికారంలోకి వస్తే పోలవరం, అమరావతి ఆగిపోతుందని ముందుగానే హెచ్చరించాను అంటూ చంద్రబాబు సంచలన స్పీచ్ ఇచ్చారు. గుడివాడ అంటే మహానుభావులు పుట్టిన గడ్డ. తొలిసారి ఎన్టీఆర్ ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గం నుండే గెలిచారు. ఆత్మగౌరవం నినాదంతో తెలుగువారి సత్తా చూపిన వ్యక్తి పుట్టిన గడ్డ గుడివాడ.

# జనవరి 21న ఏపీపీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టనున్న వైయస్ షర్మిల

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 18: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా నియమితులైన వైఎస్ షర్మిల ఈనెల 21న బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన మాణిక్కం ఠాకూర్, మయప్పన్‌తో పాటు ఏపీకి చెందిన సీనియర్ నాయకులు హాజరు కానున్నారు.ఏపీ లో త్వరలో ఎన్నికలు జరుగనున్న సమయంలో షర్మిలకు అధిష్టానం కీలక బాధ్యతలు అప్పగించింది.

ఉమ్మడి రాష్ట్రం వీడిపోయిన తరువాత జరిగిన రెండు ఎన్నికల్లో ఏపీలో కాంగ్రెస్ ఘోరంగా ఓటమి పాలయ్యింది. విభజన వల్ల ఏపీకి తీవ్ర నష్టం జరిగిందని ఆరోపిస్తూ ఓటర్లు కాంగ్రెస్‌కు ఓటు వేయలేదు. 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ 102 సీట్లతో అధికారంలోకి రాగా చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారు. నాటి ఎన్నికల్లో వైసీపీ కి 70 సీట్లు వచ్చాయి.

2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ 175 సీట్లకు గాను 151 సీట్లు గెలుచుకుని అధికారంలోకి వచ్చింది . తెలుగుదేశానికి 23 సీట్లు రాగా జనసేన ఒక స్థానం నుంచి గెలుపొందింది. ఈసారి అధికారంలో ఉన్న వైఎస్ జగన్‌ను ఓడించాలనే లక్ష్యంతో జగన్ సోదరి వైఎస్ షర్మిలకు పార్టీ పగ్గాలు అప్పగించింది. తెలంగాణ వైఎస్సార్ పార్టీని స్థాపించి తెలంగాణలో ప్రచారం చేసుకున్న షర్మిల ఏ ఎన్నికల్లో పోటి చేయకుండానే ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీలో తన పార్టీని విలీనం చేసిన 15 రోజుల్లో ఏపీకి చీఫ్‌గా నియమించడం రాజకీయంగా సంచలనం కలిగించింది .





# 175 లక్ష్యంగా.. ఉత్తరాంధ్ర నుంచి జగన్ ఎన్నికల వ్యూహం.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 18:

మరొకసారి అధికారమే లక్ష్యంగా అడుగులు.. చేసిన పనులే ఎన్నికల అస్త్రాలు.. మూకుమ్మడిగా వస్తున్న ప్రత్యర్థులు.. మరోసారి ఒంటరిగా ఎదుర్కొనేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సిద్ధమయ్యారు.త్వరలోనే ఎన్నికల సమరంలోకి దూకనున్నారు. తనకు కలిసొచ్చిన ఉత్తరాంధ్ర నుంచే సమరశంఖం పూరించేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఈనెల 25న భీమిలి నుంచే ఎన్నికల ప్రచారం మొదలుపెడతారని తెలుస్తోంది. ఇదే విషయాన్ని ఏపీ మంత్రులు బొత్స సత్యనారాయణ తెలిపారు.

ఉత్తరాంధ్ర నుంచి సీఎం జగన్ ఎన్నికల శంఖారావం పూరిస్తారని మంత్రి బొత్స సత్యనారాయణ, పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి ప్రకటించారు. ఒక్కో నియోజకవర్గం నుంచి 5-6వేల మందిని తీసుకుని వచ్చేలా ప్రణాళిక చేస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ క్రియాశీల కార్యకర్తలతో ఆరోజు సీఎం సమావేశమవుతారని తెలిపారు. భీమిలి బహిరంగ సభతో పార్టీ శ్రేణులకు సీఎం జగన్ దిశానిర్దేశం చేస్తారని వివరించారు. పార్టీలో అసంతృప్తుల తొలగింపు, ఎమ్మెల్యే అభ్యర్థుల మార్పునకు గల కారణాలను నేరుగా వివరిస్తారని చెప్పారు. 5 ప్రాంతీయ సమావేశాలు నిర్వహించి.. వచ్చే ఎన్నికలలో 175కు 175 లక్ష్యాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.


ఈ సభ ద్వారా ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల్లో క్లీన్‌స్వీప్ చేయాలని వైసీపీ భావిస్తోంది. అందులో భాగంగా మొదటి ఎన్నికల సభనే భీమిలిని ఎంచుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఉత్తరాంధ్రపై సీఎం జగన్‌కు ప్రత్యేక శ్రద్ధ ఉందని చెప్పడానికి ఈ సభ దోహదం చేస్తుందని వైసీపీ వర్గాల భావన. ఎన్నికల సమరానికి రాష్ట్రాన్ని ఐదు జోన్‌లుగా విభజించి సమావేశాలు నిర్వహించాలని అధికార పార్టీ నిర్ణయించింది. రెండు నెలల్లో జరుగనున్న ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేయడానికి ఈ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఇంటింటికి చేర్చడంపై సమావేశాల్లో చర్చిస్తారని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు.

అభ్యర్థుల ఎంపిక కొలిక్కి

సార్వత్రిక ఎన్నికల కోసం మూడు నెలల నుంచే సీఎం జగన్ కసరత్తు ప్రారంభించారు. అయితే తెలంగాణలో ఎన్నికల ఫలితాలను చూసిన అనంతరం వైసీపీలో అనూహ్యంగా కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. అప్పటిదాకా సిట్టింగ్‌లకు సీట్లు ఖాయమని భావించగా.. తెలంగాణ ఫలితాలతో పెద్ద ఎత్తున సిట్టింగ్‌లకు ఎసరు వచ్చిపడింది. ఇప్పటివరకు ఐదు విడతలుగా అభ్యర్థుల మార్పు జరిగింది. లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల ప్రకటన ఇప్పటికీ ఒక కొలిక్కి వచ్చిందని సమాచారం. త్వరలోనే మిగతా స్థానాలకు కూడా అభ్యర్థులను ఖరారుచేసి భీమవరం సభకు పార్టీ అధినేత సీశ్రీం జగన్ వెళ్తారని తెలుస్తోంది. నీచపు రాజకీయం చేస్తున్న ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పేలా సీఎం జగన్ రాజకీయ వ్యూహం రచించారని సమాచారం. ఇటీవల కుటుంబసభ్యులను రాజకీయాల్లోకి లాగి ఓట్లు చీల్చే ప్రయత్నం చేస్తున్నారని కొంత భావోద్వేగానికి గురైన విషయం తెలిసిందే. రాజకీయంగా.. కుటుంబపరంగా ఎలాంటి రాజకీయం చేస్తున్నారో ప్రజల ముందు ఉంచేలా సీఎం జగన్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తాడేపల్లి వర్గాలు చెబుతున్నాయి.

# బాలకృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 18:

నంద్యాల జిల్లా నటసింహం నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ సీఎం నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ కాంప్లెక్స్ వద్ద ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారికి ఖ్యాతిని తీసుకువచ్చిన గాక అన్న ఎన్టీఆర్ దే అన్నారు . ఢిల్లీ పీఠాన్ని కదిలించి పార్టీ స్థాపించిన కేవలం 9 నెలలోనే సమీక్ష ఆంధ్రప్రదేశ్లో అధికారాన్ని చేపట్టిన యుగపురుషుడు నందమూరి తారక రామారావు అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కిలో రెండు రూపాయలకేబియ్యం, మద్యపాన నిషేధం , తండ్రి ఆస్తులు కూతురికి సమాన హక్కు, లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అలాంటి మహనీయుని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.